"శ్రేయా దీక్షితపద్ధతిః"

స్వధర్మే నిధనం శ్రేయః, పరధర్మో భయావహః.

నియోగేశ్వరము

(దీక్షితశతకము)

గ్రంథకర్త:

అచ్యుతుని వేంకటాచలపతిరావు.

ప్రథమముద్రణము ౧౦౦౦ ప్రతులు.

స్వధర్మప్రవర్తకులును శ్రీ దీక్షితప్రశిష్యులును నగు
శ్రీ శైవాద్వైతమతస్థాపక, కోటేశ్వర దీక్షితులవారిచే
ప్రకటింపఁబడియె.

బెజవాడ, ఆంధ్రగ్రంథాలయ ముద్రాక్షరశాలయందు
బ్ర॥ కర్లపాలెము కోదండరామశర్మ గారిచే ముద్రింపఁబడియె.

 1931. [మూల్యము రు 0—4—0.

దీక్షిత సంవత్ ౧౧౭.

శ్రీ దీక్షితచరిత్ర వివరము

౧ శ్రీ దీక్షితశిష్యపంచకములోఁ జేరిన శ్రీరం కోటీశ్వర శాస్త్రులవారిచేఁ వ్రాయఁబడ్డ సంస్కృతమున — గురుదిగ్విజయము

౨ బ్రహ్మశ్రీ కనుపర్తి మార్కండేయశర్మగారిచే నాంధ్రమునందు వచన కావ్యము — శ్రీ దీక్షితచరిత్ర

3 మహామహోపాధ్యాయ కొక్కొండ వేంకటరత్నకవి విరచితము, పద్యకావ్యము (బ్ర॥ పొందపాటి లక్ష్మీనారాయణశర్మచేఁ బ్రకాశితము) — నియోగివిజయము

౪ బ్రహ్మశ్రీ పులిపాక పూర్ణయ్య పంతులవారిచే ఆంగ్లమున సమగ్రము — శ్రీ దీక్షితచరిత్ర

౫ బ్రహ్మశ్రీ నాటకరాజు లక్ష్మీకాంతకవి విరచితము ఆంధ్రమున ఆఱంకముల నాటకము — స. ల. విజయము

౬ బ్రహ్మశ్రీ అబ్బరాజు హనుమంతరాజుశర్మ కృతము ఆంధ్రమున పద్యకావ్యము (బ్ర॥ చోడవరపు వేన శేరాజుశర్మ పాకయాజి ప్రకాశితము) — శ్రీ దీక్షితచరిత్ర

౭ బ్ర॥ నందివాడ జగన్నాథకవి విరచితము — శ్రీ దీక్షితహరికథ

౮ బ్ర॥ అచ్యుతుని వేంకటాచలపతిరాయకవి విరచితము — నియోగిశ్వాసము

౯ బ్ర॥ చిన్నవరం వేంకటరాజుశర్మ కవివిరచితము — శ్రీ దీక్షితశతకము

౧౦ బ్ర॥ వఝ్ఝ సూర్యనారాయణ కవి విరచితము — శ్రీ దీక్షితశతకము

౧౧ మహామహోపదేశక అప్పాశర్మకవికృత సంస్కృత — చిదానంద శతకము

[౪-౫-౭-౯-౧౦ ఈ సంఖ్యగలవి ముద్రితములు కాలేదు.]

స్వసంఘమునందు అనేకసత్కవులు దీక్షితులవారిని గురించి ఆంధ్రమునను సంస్కృతమునను అష్టకములు నవరత్నములు పంచరత్నములు నియోగిరత్న భూషణము అనునవి మొత్తం ౫-౬ వందల పద్యములు గలవు. ప్రస్తుతమున అన్నిటినిఁజేర్చి గ్రంథరూపమున ముద్రించి స్వజాతీయుల కందఁ జేయు దృఢసంకల్పము గలదు. పరమేశ్వరుఁడు మా సత్సంకల్పమును సఫలీకృతము సేయుగాక.

కృష్ణాతీరం, దుర్గాక్షేత్రం,
చిదానందాశ్రమం, బెజవాడ,
ప్రజాపతి భాద్రపద శుక్ల చతుర్థి.

ఇట్లు దీక్షితపరిశిష్యుఁడు,
శ్రీ బ్ర॥ మ॥ కోటీశ్వర దీక్షితులు.

ఓమ్

తొలిపలుకు

మతోద్ధారకులు.

శ్రీ మద్భరతవర్షమని ప్రశస్తిగాంచిన యీ మనపుణ్యభూమియం దెన్నెన్నియో మతము లుద్భవించినవి. తత్తన్మతస్థాపనార్థమై యెందఱెందఱో మతగురువు లుదయించి యస్తమించి యున్నారు. అట్టి మతగురువులలోఁ గొందఱొక్కొక్క శాఖనే యుద్ధరించుట కవతరించినవారై యున్నారు. ఈ శాఖోద్ధారకులందు బ్రహ్మశ్రీ నందిరాజు లక్ష్మీనారాయణదీక్షితులవారుఁ గూడ నొకరు. కొందఱునియోగు లాత్మజ్ఞానశూన్యులై వైదికపథచ్యుతిచేఁ జిత్తశుద్ధి కోలవడ కడుంగడు దీనదశల నల్లాడునప్పుడు దీక్షితులవారు వారల కాత్మతత్త్వము నెఱింగించి సత్పథమునందుఁ బ్రతిష్ఠించి శ్రోత్రియులఁ గావించిరి గాన వీరిని నియోగులందఱుఁ దమశాఖోద్ధారకులుగ భావించుట యం దేమి వింత? కాన వీరే నియోగీశ్వరులు. సాధారణమతోద్ధారకుల కందఱకుంబలె వీరలకుంగూడఁ బ్రతికక్షిసంఘర్షణ లనివార్యము లయ్యెను. అయ్యది సార్వత్రికమగు సామాన్యవిధి కాఁబోలు! వీరి చరిత్రలోఁ గొన్ని ఘట్టములు సాక్షాచ్ఛ్రీశంకరాచార్యులవారి చరిత్రలోని సారాంశములతో సరితూగుచున్నవి.

కక్షలు.

ప్రాయికముగ నొకమతము ప్రబలమగుచున్నప్పు డింకొకమతము దుర్బలమగుట సర్వసాధారణము. ఆకాలమునం దట్టి మతోద్ధారకులకు విరోధు లొక కొందఱుండుట లోకధర్మమే. దానంజేసి యొక్కెడ మతగురువులు కొంత కొంత ప్రాణాపాయమునకుంగూడఁ బాల్పడవలసియుండును. శ్రీ శంకరుల

వారిని గాలభైరవుఁడు వధింపసమకట్టినరీతి వీరిచరితలోఁగూడ "ధృష్టద్యుమ్నవధ" మొందు గన్పించుచున్నది. ఇంతయేల? వేదములోసైతమక్కడక్కడ నింద్రుని దూషించువా రున్నట్లు కన్పట్టుటలేదో! కావున మతోద్ధారకుల యెడ వైరమాయాకాలములందుండుట సహజమేకాని వీరిటీవలివా రగుటం జేసి యీనాఁటికి సైతము కక్షలు నిలిచియుండుట తటస్థించుచున్న; దదియుం శోచనీయమే. ఎట్లనఁ బ్రతిసంఘమునకుంగూడ స్వాత్మసంస్కరణముల కన్ని యధికారములు కలవుకదా! దాని కితరులు సంతసింపవలసినదే కాని ద్వేషించు టేమి ధర్మము? కట్టా! ఇయ్యదనివార్యదైవసంఘటన కాఁబోలు!

గ్రంథరచన.

ఈ శతకగ్రంథము వ్రాయ నన్ను నియమించిన శ్రీ॥ వై॥ మ॥ కోటీశ్వరదీక్షితులవారి నిదేశబద్ధుండనై యేకప్రాసము నేకవృత్తము జరిత్రాత్మకత్వమునీని నెట్లోతరించి మధ్యమధ్య వచ్చిన గ్రంథనష్టములకోపాటించి బ్రహ్మశ్రీ వారు నాకొసంగినగడువులోనే యీగ్రంథముఁ బూర్తిం గావించితిని; కానినే నీ శతకము వ్రాయుటకుఁ దగనివారలలో నగ్రగణ్యుఁడనేమో యని లోలోన జంకువొడముచున్నది. శ్రీ దీక్షితులవారి యాజ్ఞాదృఢబంధముచేఁ దక్కులొక్కని నా వాగ్దత్తమునుండి వెనుదీయుట కాపురుషలక్షణమని యీ సాహసమునకు మొగ్గతిలంబడితినే గాని నాశక్తిసామర్థ్యములపై నాధారపడి యీపని కొప్పికొనలేదుగాన పాఠకమహాశయులు నన్ను క్షమింతురుగాక!

ఇట్లు

గుంటూరు, ప్రజోత్పత్తి భాద్రపదశుక్ల వినాయకచతుర్థి.	బుధజనవిధేయుఁడు, అచ్యుతుని వేంకటాచలపతిరావు, గ్రంథకర్త.

ద్వైవాద్వైతమతస్థాపకారిణం దీక్షితం గురుం
వందే కోటీశ్వరం శశ్వత్కాశ్యపం శ్రౌతపారగం॥



శ్రీ॥ ద్వై॥ మ॥ కోటీశ్వరదీక్షితులు,
శ్రీ దీక్షితవిలాసమ్, బెజవాడ.

ప్రకాశకులు.



గ్రంథకర్త:

అచ్యుతుని వేంకటాచలపతిరావు.

ఓమ్

శ్రీమద్గురుభ్యో నమః.

అంకితము.

శ్లో॥ ఓ మి త్యేకాక్షరం వందే సచ్చిదానందవిగ్రహం
అచ్యుతాచల మీశానం బ్రహ్మానందయతీశ్వరం.

శ్లో॥ శ్రీపాదరాజం విమలం విరాజం
ఆనందభాజం శశిసూర్యభాజం
జ్ఞానం దదానం జగతాం నిదానం
వందే యమీశం ధుతమాయ మీశం.

శ్లో॥ యస్యాऽలోకనచంద్రికా విదళితుం శక్నోతి మోహాంధతాం
యస్యోదారవచస్సుధా మనుభవన్ మూకః ప్రవక్తా భవేత్
యస్యాऽనందమయై రిదం భువలయం ప్రాబోధి బోధాంశుభిః
బ్రహ్మానందయతేః పదాబ్జయుగళం వందే శివం దేశికం.

ఉ॥ ఎవ్వని చూపు వెన్నెలలఁ [illegible]కే మన మోహతమంబు విచ్చునో
ఎవ్వని వాక్సుధన్ జెవుల [illegible] నించిన మూగ లుపన్యసింతురో
ఎవ్వని చిత్ప్రబోధము గ[illegible]డించి జగంబులు మేలుకాంచునో
అవ్విభు బ్రహ్మతీర్థుల స[illegible]హర్నిశమున్ మది నిల్పి కొల్చి యీ
మవ్వంపుఁగబ్బ మా గురుసమర్పణముం బొనరించి మ్రొక్కెదన్.

విషయసూచిక.

కవిమనవి.

ఓం

నియోగీశ్వరము

దీక్షితసంస్తుతి.

శ్రీనారీహృదయాబ్జవాస! నిగమ
శ్రేణీరసోల్లాస! వి
జ్ఞానానందమయాంతరంగ! త్రిజగ
త్కల్యాణశోభాంగ! స
న్మౌనీంద్రస్తుతపుణ్యమూర్తి! శ్రుతిక
ర్మప్రాప్తధీస్ఫూర్తి! ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

2 శ్రీనవ్యప్రీతిభావిలాస! సుగుణ
శ్రీసంపదుల్లాస! వి
ద్యానైపుణ్య వికాస! దుష్టజన సం
హారప్రభాసా! స్వక

ర్మానుష్ఠానపరాయణైక సుమన
స్స్తోత్రోద్భవానీశ ! ల
క్ష్మీనారాయణ ! కీర్తిభాస్వర ! సుర
శ్రీజానియోగీశ్వరా !

3 శ్రీనిత్యప్రభుతావినోద ! గుణరా
శిపరిస్ఫుటామోద ! సం
ఘనైర్మల్యనిధాన ! పావన నియో
గిక్షేమసంధాన ! దు
ర్మానచ్ఛేదధురీణ ! భక్తజనతా
ర్తత్రాణపారీణ ! ల
క్ష్మీనారాయణ ! కీర్తిభాస్వర ! సుర
శ్రీజానియోగీశ్వరా !

అవతారము

4 మానింపం దగు దేవతావళికి దు
ర్మార్గంబు వాటించి యెం
తే నీచంబుగఁ జూచుచుండు దనుజా
నీకంబు శోకంబులన్
హాహానాహాహానము సేసినట్టివారి దీ
నోద్ధారుఁ డీ వయ్య ! ల
క్ష్మీనారాయణ ! కీర్తిభాస్వర ! సుర
శ్రీజానియోగీశ్వరా !

5 ఏనాఁ డీశ్రుతిధర్మముల్ చెడునో నాఁ
డే నేను జన్మించి మీ
హానిన్ బాపుదు దుర్మతాంధులను జ
క్కాడింతుఁ బొమ్మంచు మున్
శ్రీనారీధవుఁ డొప్పినట్లు జరిపిం
చెన్ మిమ్ముఁ బంపించె ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

6 మానింపంబడు పుణ్యమూర్తులకు సా
మాన్యంబుగా నీశ్వరా
ధీనప్రాభవ మబ్బియుండు నెపుడున్
దేవత్వ మా దేహిలో
లీనంబై చరియించు నందు రిది నీ
లీలల్ వెలింబుచ్చె ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

వంశము

7 నేనే భూస్థలి జన్మమొంది దురితా
నీకంబుఁ బోకార్చి శ్రు
త్యానందం బొనగూర్చునట్టి విమ
లాద్వైతంబు నల్దిక్కులం

దానం బంపెద నన్న శంకరుల ర
యార్యా! నందిరాడ్వంశ! ల
క్ష్మీనారాయణా! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

ని వా స ము

8 శ్రీనాథుండు వికుంఠపట్టణమునన్
జెల్వొందుచుండాన, గౌ
రీనారీధవుఁ డంబికాసహితుఁడై
క్రీడించు కైలాస సం
స్థానంబుంబలె, రేపలీపురి భవ
ద్ధామంబుగా వెల్గు ల
క్ష్మీనారాయణా! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

జ న న ము

9 ఆనారీ చినమాంబగర్భమున ఘం
టార్యప్రభాంకూరసం
తానంబై ధర వెల్గు శాలిశక హా
స్తామ్నాయమానీందు (౧౭౪౨)
షానన్ గల్గు ప్రమాదిలో నవమి జ్యే
ష్ఠజ్యోత్స్నలన్ దూగుచున్
జానా యుత్తరతారయందుఁ దులలో
జన్మించి దీపించు ల

శ్రీమన్నారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

—— జననీజనకులు ——

10 నానాచింతల మాని యోగు లతివై
న్యం బందఁ దన్మానస
గ్లానిన్ బాపఁ దలంచి సర్వవిబుధా
హ్లాదంబుగా నారసిం
హానూనాకృతిఁ బూని వచ్చితిరి చి
న్నాంబాతనూజాత! ల
శ్రీమన్నారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

11 శ్రీనారీపతిపాదపద్మయుగళీ
సేవాసముల్లాస మా
మీ నవ్యప్రతిభాంతరంగమున స్వా
మీ! భక్తసంత్రాణదీ
క్షానందం బిగురొత్తఁ బుట్టితిరి ఘం
టార్యప్రభాంకూర! ల
శ్రీమన్నారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

—— విద్యాభ్యాసము ——

12 నానాఁటన్ శిశుభావమున్ విడిచి వి
న్నాణంబుతో వర్ధిలం

గా నైదేండ్లకు నోజ్జయొద్దఁ జదువం
గాఁ బంప నత్యల్పకా
లానఁ సర్వము నేర్చితీవపుర ! క
ల్యాణప్రభాపూర ! ల
క్ష్మీనారాయణ ! కీర్తిభాస్వర ! సుర
శ్రీరాజానియోగీశ్వరా !

—— ఉపనయనము ——

13 మీ నైపుణ్యముఁ జూచి బంధుజనముల్
మెచ్చంగ హెచ్చైన మో
దానఁ ఘంటయసూరి భూరిశ్రుతివి
ద్యల్ మీకు నేర్పింప నెం
తో నిష్ఠాత్మత నెన్మిదేండ్ల కుపనీ
తుఁ జేయఁడే మిమ్ము ల
క్ష్మీనారాయణ ! కీర్తిభాస్వర ! సుర
శ్రీరాజానియోగీశ్వరా !

—— వేదార్థజిజ్ఞాస ——

14 ఆనాఁ డల్ల వసిష్ఠసన్నిధినె సం
ధ్యావందనప్రోక్త మం
త్రానఁ గల్గిన యర్థముఁ గనెదు ను
త్సాహంబుఁ జూపించి వి
జ్ఞానస్ఫూర్తిని వెల్లడించితిరి మీ
సామర్థ్య మేమందు ? ల

శ్రీమన్నారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

రాజసన్మానము

15 ఆనాఁటం గల రాజపూజిత సద
స్యాదేశముల్ ఫారశీ
లోనన్ భాసిలు నట్టిభాష తమలో
లోపింపకే వెల్గుటన్
భూనాథుండగు జంగనాధిపతి మి
మ్మున్ సత్కరింపండె! ల.

శ్రీమన్నారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

వివాహము

16 మీనైర్మల్యము సత్ప్రవర్తనము సం
ప్రీతిన్ విలోకించి పూ
ర్ణానందంబున సుంకరాన్వయుఁడు బం
గారయ్య పుత్త్రిన్ వివా
హానన్ పీఠము నిచ్చె మీ, కతనిభా
గ్యప్రాప్తి కేమందు! ల.

శ్రీమన్నారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

సహపాతీద్వేషము

17 'తానం బాడి విభూతిఁ బూసిన యథా
ర్థ బ్రాహ్మణత్వంబు మీ
లో నెట్లొప్పెడుఁబో? నియోగికులజుల్
భూదేవులా? విప్రస
న్మానానర్హులు, మీరు రాజు' లను నిం
దావాక్య మేనీతి? ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీరాజనియోగీశ్వరా!

18 ఏనాఁ డెంతకు లేఁడు విశ్వపతి తా
నే శేషవాల్మీకియై
మీ నేస్తం బొకపూరికిన్ గొనక 'యే
మీ! మాకు మ్రొక్కంగ లే
వా! నీ కెక్కుడి విప్రజన్మ' మన లే
దా? వానితో నేమి? ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీరాజనియోగీశ్వరా!

వేదవిద్య

19 "పో, నీకేటికి వేదవిద్య" యని కో
పోద్దీప్తిమై లోభిచం
దానన్ మీకనకయ్యదీక్షితులు నిం
దాడంగ నేమాయె? మో

దానన్ శ్రీ నరసింహదేశికులయి
ద్దన్ విద్దె రాలేదె ? ల
క్ష్మీనారాయణ ! కీర్తిభాస్వర ! సుర
శ్రీజానియోగీశ్వరా !

—— శ్రోత్రియత ——

20 స్నాన ధ్యాన తపో జపాది బుధస
న్మానంబు పాలించి యెం
తో నాస్తిక్యము మోహములం దలరఁ జే
తోభీతిఁ గల్గించు వి
ప్రానీకంబులు శ్రోత్రియప్రథను దా
ల్పన్ శక్య మౌ టెట్లు ల
క్ష్మీనారాయణ ! కీర్తిభాస్వర ! సుర
శ్రీజానియోగీశ్వరా !

—— సహపాఠికిఁ బ్రత్యుక్తి ——

21 నానాశాస్త్రవివేకవైభవనిధా
నం బైన విద్వాంసుఁడే
దా నీర్ష్యన్ దిగనాడఁ దట్టియెడ నీ
దర్పంబుఁ జూపించి నా
పై నీసున్ బచరించు టెంతపని వి
శ్వప్పా ! హాశాల్మంటి ల
క్ష్మీనారాయణ ! కీర్తిభాస్వర ! సుర
శ్రీజానియోగీశ్వరా !

22 "పోనీ క్షత్రియులే నియోగు లని ప
ల్పోకల్ వెలింబుచ్చి తా
నా నీ తెల్వికిఁ జాలు రాజపదవి
న్యాసంబుచే క్షత్రియుం
డౌనా మున్నల రాజవిద్య యన వ
హ్వా! రాజుకే విద్దె?" ల.
శ్రీమన్నారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

గురుకోపము

23 ఆ నిర్యోగమె మీ నియోగ మని వి
ద్యాదాత మిమ్మింటికిన్
రానియ్యం దగదంచు శాస్త్రమును నే
ర్పన్ మానెగా, నంతసూ
త్రిన్ బీటలమీఁది పెండ్లి యెటు గుం
డ్రా డాచినన్ డాగు? ల.
శ్రీమన్నారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

మేధాశక్తి

24 మీ నైర్మల్యము మీ యశోవిభవమున్
మీ బ్రహ్మతేజం బెటుల్
కానంజాలును గ్రుడ్డిగూబలు జగ
త్కల్యాణ కుల్యానటత్

ధీ నైపుణ్యముఁ జెట్టపట్టితన నెం
తే విద్య మీ కబ్బె ల
శ్రీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

25 మీ సూత్నద్యుతి, బుద్ధివైభవము, వా
గ్మిత్వంబుఁ గన్నారఁ దాఁ
గానంజాలక మిమ్ముఁ బొమ్మనియె నేఁ
గాఁ కేమి ము న్నేకసం
ధానగ్రాహికి విద్య లెందుఁ గొదువౌ
నా? దేశికాధీశ! ల
శ్రీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

26 దీనోద్ధారకుఁడౌ రమాధవుఁడు ని
ర్దేశించిన ట్లీ ధరా
గ్లానిన్ దీర్పఁగఁ బుట్టువారు త్రిజగ
త్కల్యాణసంపాదమా
ధీనైర్మల్యవిశిష్టవైభవముతో
దీపింతురే నిన్బోలి ల
శ్రీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

పునర్విద్యాభ్యాసము

27 ఆనాఁ డక్కనశాస్త్రి యన్ గురుఁడు వి
ద్యారాశి, తన్మండలీ

ధానిన్ గర్తపురిన్ వసించుతఱిఁ ద
త్సాన్నిధ్యమం దట్లు వి
ద్యానైపుణ్యములన్ గడించితిరి కా
దా? మీకు లోఁ టేది? ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

అక్కన్న గురునిష్ఠా ఝ్క కత

28 మానింపందగు పాండితీభరితుఁడున్
భద్రాత్ముఁడున్ శుద్ధవి
ద్యానిర్మాలితమత్సరుం డయిన య
క్కన్నార్యుఁ డాత్మీయశా
ఖానిందల్ గమనింపకే చదువు దీ
క్షన్ జెప్పఁడే మీకు ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

29 లోనన్ బుట్టు వివేకదీప్తి పుటికా
ల్పుంబో సమత్వంబు న
జ్ఞానుల్ కొందఱు మీరు మే మనుచు
నానామీనమేషంబు లెం
తేనిన్ లెక్కిడుచుండ్రి వేత్తల కిదే
హేయంబుఁగాఁ దోఁచు ల

శ్రీమన్నారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

30 దీనోద్ధారకు లార్తరక్షణకళా
ధీనాంతరంగుల్ మనీ
షానిర్ధార్యులు చిత్కళాభరణభా
స్వత్పూర్ణిమాచంద్రు లా
జ్ఞానుల్ సర్వజగత్సముల్ పరుల నీ
ర్ష్యన్ జూడఁగా లేరు ల
శ్రీమన్నారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

31 తానే నేర్చితి నంచు మిట్టిపడి వి
ద్యాదానముం దాసలే
పూనం జాలని బద్ధమత్సరుఁడు దు
ర్మోహాంధఘోరాటవిన్
జానై పండెడు వ్యర్థసాలతరువై
నాశిల్లఁడే స్వామి! ల
శ్రీమన్నారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

—— విశ్వపతి దురాగతము ——

32 హీనాత్ముండగు విశ్వపుం డపుడు తా
నేతెంచి యక్కన్నతో

నానాభంగులఁ గొండెముల్ పలికి "యి
న్నా! వీఁడు విద్వేషి సు
మ్మీ; నీచాత్ము నియోగిఁ, దాను మనతో
నేసాటి యన్నట్టి దు
ర్మానిన్ వెంటనె గెంటివేయు" మన నే
మాయెన్ జివా ట్లబ్బె ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

విశ్వపతి పరీభూతి

33 "కాని మ్మేరి నియోగివైదికుల కే
కత్వంబె సిద్ధించుఁ గా,
కానే యిట్టి విభేదబుద్ధి మనకే
నా బ్రాహ్మణత్వంబు? ఛీ!
పో నీనీతికి మెచ్చికొంటి" ననఁడే
పుణ్యాత్ముఁ డక్కన్న, ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

ద్వేష లాభము

34 తా నఱాడిన యుక్తశాస్త్రిఁ గనినం
తన్ దమ్మిడీమోముతో
మానంబంతయు హీనమై తుదకుఁ గొం
పన్ జేరి లజ్జాపరా

దీనస్వాంతతఁ గుందె విశ్వపతి యిం
తే ద్వేషలాభంబు ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

— భా ర్యా వి యో గ ము —

55 ఆనందంబుగ ఘంటసూరి పుత్రిక
ర్మాధారసంభావితా
ధానంబుం బొనరించె నంతట భవ
ద్భార్యావియోగంబు చి
త్తానన్ గారియ వెట్టఁ జిన్నతనమం
దత్యంతశోకంబొ! ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

— పు రో హి త కో ప ము —

56 దీనుండై స్నుషవోమె నన్నవగ నెం
తే కర్మలం జేయఁగాఁ
బూనన్ మీకసకయ్యదీక్షితులు రా
పొమ్మన్నఁ దాటాకుపు
స్తానన్ నేరిచి తండ్రిచే నపరమున్
సల్పించితౌరౌర! ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

అక్కన్న గురుప్రశస్తి

37 తా నంతన్ భవదంగనాపహరణవా
ర్తన్ విన్నమాత్రాన లో
లోనన్ గుందిన యక్కసూరి, మనమే
లున్ గోరి నానాఁట రా
రానీ తెల్వికి మెచ్చి వ్యాకరణ త
ర్కంబుల్ బఠింపించె ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

38 భానుపరిస్ఫుటమైనదీప్తి గల వి
ద్వత్సారు లావార లెం
దేనిన్ గొంచెపుసేతకుం జొరక నీ
తిన్ వీడఁగాఁబోక వి
ద్యానుగ్రాహకు లౌచు నిష్కపటవి
ద్యాదానదీక్షాసమా
ధానం బా మన మంది శిష్యులఁ దమం
తన్ జేతు రీ రట్లల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

గురుదక్షిణ

39 మీనైపుణ్యసుపుణ్యవర్తనలకున్
మెప్పొంది యక్కన్నమో

దానన్ "పుత్త్రి! షడంగపాఠము సమా
స్తంబయ్యె, నేఁటినుండి చం
దానన్ నీ గురుదక్షిణల్ వలదు, వే
దపారిక్తవిపాకమను క
ర్మానుష్ఠానము నేర్పుచుండుట కిచే
మాకట్టు" మంచాడె ల
శ్రీమన్నారాయణా! శ్రీద్రిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

— బంధవిజయము —

40 ఆనాఁడే మచిలీపురిన్ విపులదీ
వ్యత్ వస్త్రమువ్యాటి వం
శానన్ వేంకటపుణ్యమూర్తి బహుదీ
క్షన్ సోమయాగంబుఁ జేఁ
బూనన్ గాతలు మోసమున్ సలుపమీ
పూనిక్ జయముం బడ్సె ల
శ్రీమన్నారాయణా! శ్రీద్రిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

— ప్రథమప్రోత్సాహాల —

41 మాం నేర్పుం బచరించి బందరుపురన్
మెంపొందు విద్వత్సభా
స్థానంబందు జయంబుఁ గాంచి విశి
ష్యత్ శ్రీకిన్ స్వల్పతా

లానన్ వేదము నేర్పితౌర ! జగదా
హ్లాదంబు సంధిల్ల ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

ద్వితీయ వివాహము

42 శ్రీనారీమణి నిచ్చె మాధవునకున్
క్షీరాబ్ధి, గౌరీసతిన్
దా నిచ్చెన్ హిమవంతుఁ డాశివునకున్,
దద్రీతి మీ కిచ్చెఁ బూ
ర్ణానందంబుగ రాయమంత్రి నిజక
న్యన్ గోటమాదేవి ల
క్ష్మీనారాయణ ! కీర్తిభాస్వర ! సుర
శ్రీజానియోగీశ్వరా !

కడలూరు ప్రయాణము

43 తా నుద్యోగముఁ జక్కఁబెట్టుటకు బ
ద్ధప్రీతిఁ గృత్తింటివం
శానన్ వెళ్లెడు రామమంత్రి కడలూ
ర్నాగన్ దలంపూని ల
క్ష్మీనాథప్రతిమాను నిన్ బిలిచి 'ర
మ్మా పోద' మం చాడె ల
క్ష్మీనారాయణ ! కీర్తిభాస్వర ! సుర
శ్రీజానియోగీశ్వరా !

భాష్యత్రయశాంతి

44 ఆనాఁ డాకడలూరు కేగి నిజవి
ద్యానైపుణిఁ జూపి భూ
మానందుం డగు రామచంద్రయతిపా
దాంభోజసాన్నిధ్యమం
దే నిష్ఠం గని సర్వభాష్యచయశాం
తిన్ సల్పి తౌరౌర! ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

కడలూరుపండితులు

45 మానింపందగు మీసునైపుణతల్
మన్నింపఁగా లేక రో
షానన్ బండితకోటి కీర్ష్య మది హె
చ్చన్ బోఁగా వచ్చిరే?
ఔనౌ దాఁగెడిచోట దయ్యములు తో
డై వచ్చిన ట్లయ్యె, ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

ధ్వాంతవిజయము

46 “కానీ! బాలకుఁ డెంత? పో” మ్మనుచుఁ గి
న్కన్ మధ్వసిద్ధాంతశా

ఖానిష్ఠాతులు దాపికెత్తి తమపైఁ
గయ్యంబు సాగింప మీ
ధీనవ్యప్రతిభాబ్ధివీచికలయం
దే ద్వైత మడఁగంచె ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

47 మీనేర్పుల్ గనులారఁ గాంచి మది సం
ప్రీతిన్ వివేకించి మా
ధ్వానీకంబులు సర్వపుస్తముల మీ
కర్పించి "మీమాంసశా
స్త్రాన్ గల్గిన ధర్మముల్ నిలుపు మా
ర్గా!" యుం చసి గ్గాదె ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

తీర్థయాత్ర

48 మీనేస్తంబున రామమంత్రి బహుక
ర్మిష్ఠుండునై యాత్రికై
పూనన్ శిష్యులఁగూడి వారివెనుకన్
బో మీరు తీర్థంబులన్
స్నానాదిక్రియ లాచరించితిరి పూ
ర్ణానందసంపన్న! ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

పునరాగమనము

49 తా నాపై రుజఁ గుంది గ్రామవిభుఁ డం
తంబంద కామేశ్వరా
ర్యానందార్యుల మిత్త్రిపుత్త్రికుల మీ
రల్ బందరుఁ జేర్చి యెం
తేనిష్టన్ శ్రుతిపాఠశాల మరలన్
నిల్పించి తౌరార ! ల
క్ష్మీనారాయణ ! కీర్తిభాస్వర ! సుర
శ్రీజాని యోగీశ్వరా !

బంధుయాజనము

50 నానాఁటన్ బదిరెండుమాసములు చ
న్నన్ దండిశ్రాద్ధంబు రాఁ
గానన్ దత్సుతుఁ డెవ్వరిన్ దిథికి భో
క్తల్గా నిమంత్రించు నం
చానన్ బల్కు నియోగిబ్రాహ్మణుల నే
యర్చింపఁడీ యంటె ల
క్ష్మీనారాయణ ! కీర్తిభాస్వర ! సుర
శ్రీజాని యోగీశ్వరా !

రేపల్లె వేదపాఠశాల

51 తా నొక్కండట ఘంటదేశికుఁడు వే
దాధ్యాపనపరిక్రమా

ధీనుం డయ్యెను రేపలీనగరిలో
దేదీప్యమానంబుగా
నానందించిరి వేదపాఠనిలయుం
బబ్బేఁ గదా యంచు ల
శ్రీమన్నారాయణా! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

కులపతిత్వము

52 హానిఁ జెందక శిష్యులందు శ్రుతివి
ద్యాదీప్తి వర్ధిల్లఁగా
నా నేమంబుల నేర్పుచోఁ గులపతి *
వ్యాపారతాపారమై
మానాత్మప్రతిభల్ దిగీశ్వరులతో
మేలంబు సాగించె ల
శ్రీమన్నారాయణా! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

గురుసంతోషము

53 ఆనందంబుగఁ దండ్రియుఁ సుతుఁడు వే
దాధ్యాపకస్థానదీ
క్షానిర్వాహకు లౌటఁ దా నెఱిఁగి య
క్కన్నార్యుఁ డత్యంతమో

*పదివేల బ్రాహ్మణ విద్యార్థుల కన్నదానాదికము లిచ్చి వేదాధ్యయనము సేయించువిప్రుఁడు కులపతి యనఁబడును.

దానన్ శుక్రబృహస్పతుల్ నెఱపుచం
దంబయ్యె నంచాడె ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

— ఆంగ్లాంశ —

54 హీనాత్ముల్ భవదీయకీర్తికి మనం
బీర్ష్యాకులంబొంటఁ బ
త్రాన్ వ్రాయుచు లేనిపోని గురునిం
దావాక్యముల్ పీఠసం
స్థానాధీశుల కంపి రొక్కమెయి నాం
గ్లాకాంక్షులం బెంచుచున్
మానంజాలునె తేలుకొండి విసమున్
వర్ధింపకుండంగ? ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

— జనకసిద్ధి —

55 ఆనంతర్యము ఘంటధీవరుఁడు స
న్న్యాసంబుఁ గైసేసి బ్ర
హ్మానందాఖ్యయతీశ్వరుం డగుచు వి
ద్యాదానమున్ సల్పి మో
క్షానందంబు గడించెఁగాదె బుధవ
ర్యా! యోగసిద్ధుండు ల

శ్రీమన్నారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

రేపల్లిలో వేదబోధ

56 తా నస్తంగతుఁ డయ్యెఁ దండ్రి, యిఁక వే
దాధ్యాపనల్ రేపలిన్
బూనంగల్గినవారు లేమి నటకున్
బోఁగోరి మీశిష్యు నె
ట్లేనిన్ బందరుపాఠశాలపయి ని
ల్పించిర్గదా నాఁడు ల
శ్రీమన్నారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

గురుచిత్తవైశల్యము

57 “ఛీ, నీకేటికి వేదవిద్య” యని మున్
బో నెట్టి రేమాయె? మి
మ్మే నిష్ఠన్ గనుచున్ దివాకరణపున్
మేటుల్ బడిన్ జేరి మీ
చే నేర్పంబడి సర్వశాస్త్రముల వా
సిన్ గాంచరే నేఁడు ల
శ్రీమన్నారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

58 కానంజాలని బ్రాహ్మణాధములు దీ
ర్ఘక్రోధవహ్నిప్రభా

ధీనస్వాంతులుగాని, తత్త్వమును గు
ర్తింపంగలా రెల్ల లోఁ
బూనన్ జాలరు కోప మొక్కనిముసం
బున్ మిన్నులంబోలి ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

59 తేనెల్ జిల్కు భవద్వచోరచన కెం
తే సంతసం బొంది శి
ష్యానుగ్రాహకచిత్తదీధితులఁ బూ
ర్ణానందమున్ గాంచి మీ
చే నధ్యాపితులైరి వైదికులె ద్వే
షింపంగఁ బో కార! ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

60 ఔ, నెవ్వా డుపకార మిచ్చెదరొ ము
న్నెవ్వారి కవ్వారిగాఁ
దానున్ బ్రత్యుపకారమున్ సలుపు చి
త్తం బూనులోకంబు; ద్వే
షానన్ గెంటిన కొంటెవారలకు శి
ష్యత్వంబు నిప్పించి మీ
ధీనైర్మల్యదయామహాత్త్వముల సం
దీప్తంబుఁ గావింతె? ల

శ్రీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

ధృష్టద్యుమ్నవధ

61 భానుం డంబరవీధి వెల్గుతఱి భూ
భాగంబునన్ గోటికో
టానీకంబులు గాలిలో ముసరుచా
యన్ శత్రువర్గంబు రో
షానన్ మిమ్ముల నొంటిగాఁ బొదివి ధృ
ష్టద్యుమ్నసంహార మె
ట్లోనర్ చేతుమటంచు డంబములఁ గో
ట్లేన్ గాని శక్యంబె? ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

శుష్కవిద్యావిలాసము

62 కానన్ రాని తమిస్రముల్ బెనుచు శు
ష్కప్రీతివిద్యారసా
ధీనుల్ తేజముఁ జూడఁజాలక దివాం
ధీభూతులై సర్వగ
ర్వానర్థంబులఁ దెచ్చిపెట్టుదురు, దే
వానాంప్రియుల్ వీరె, ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

భాగవతలక్షణము

63 రాన్నైయున్నది రాకమాన దని ధీ
రస్వాంతు లెందే నుదా
సీనుల్ గావున దుష్టవర్తనులు గా
సిం బెట్టుచో "కిం క" మం
చేనాఁడున్ బదులోక్తి భాగవతధ
ర్మేచ్ఛన్ విడంబోరు ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

విజ్ఞానిహృదయము

64 నానావిద్యల నీటు ద్వేషమును మా
న్పంజాల దట్లుండ వి
జ్ఞానానందమయాంతరంగమున మా
త్సర్యపరిభావంబు కా
లూనం గల్గునె పొట్టపోసికొను వి
ద్యోద్రేక మేమందు? ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

ఆధానము

65 నానారీతుల నొక్కిచెప్పవె శ్రుతుల్
"నానాహితాగ్ని" ర్యటం
చానందాబ్దమునందు వేదహితక
ర్మాధారమైనట్టి యా

ధానంబుఁ బలుపం దలంచితిరి, [illegible]త
త్సంకల్ప మీడేరె, ల
శ్రీమన్నారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

ఉపాసనబలము

66 ధ్యానానందసమాధిసంఘటితమే
ధాదక్షిణామూర్తిపూ
జానుప్రాప్తమనోవికాస మను బ్ర
హ్మానందకందంబు మీ
లోనన్ వర్ధిలి పూచి కాచి విలసి
ల్లున్ గల్పకంబట్లు ల
శ్రీమన్నారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

సోమయాగము

67 కాని మ్మో నొక సోమయాగమును సం
కల్పింతు నం చెంతో మో
దానన్ రాక్షసవత్సరంబున నె త
ద్యాగంబు సాగింపఁగా
మీ నవ్యప్రతిభాలతల్ చెసలఁ గ్రొ
మ్మెన్ సోమయాజీశ! ల.
శ్రీమన్నారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

ఋత్విక్స్థానము

68 మానింపం దగు బంధులన్ విహితక
ర్మప్రాప్తవాక్సింధులన్
ధీనవ్యప్రతిభాని యోగులను ఋ
త్విక్స్థానముం దుంచి బ్ర
హ్మానందంబుగ యజ్ఞదీక్ష నెఱపన్
బ్రాప్తించె మీ కౌర! ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

శేపల్లి తిక్కన్న

69 ఆనాఁ డేకశి - మంత్రి - సోమపులఁ ది
క్కార్యాములన్ గాంచఁ జే
తో నైర్మల్యని యోగిలోకమున కెం
తో కీర్తి సంధిల్లె; న
న్నీనాఁ డిందుల యజ్వ - మంత్రి - కవిరా
ట్కీర్తిప్రభల్ మీరె ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
— శ్రీజాని యోగీశ్వరా!

పెష్టపసుపుటి

70 సానందాశ్వరదీక్షఁ జూపి ఖలు లీ
ర్ష్యావేశముం బెంచి మీ
పై నెంతేనియుఁ గంటగించుతరిఁ ద
ద్భావంబుఁ బోకార్చి లో

కానక నిల్చితి రార! పిష్టపశుయా
గప్రక్రియోద్దీప్తి ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

కర్మభ్రష్టత

71 మీ నవ్యాద్భుతశాస్త్రచర్చలకు ను
న్మేషంబుగా వారు లో
లోనన్ బెగ్గిలి బారుబూరు మను చె
ల్లో నాల్గుళ్లోకాలు మీ
పై నల్లించిరి కర్మభ్రష్టు లని దు
ర్వాదంబులన్ బెంచి ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

కవితాసిద్ధి

72 నానావిద్యలు నేర్చినంత కవితా
నందంబు నందంగ వీ
లౌనా? ప్రాక్తనపుణ్యకర్మఫలలే
శాధీన మీభాగ్యమెం
దేనిన్ రేల్ బవ లేడ్చినన్ జడుల కే
ది? సంతతుల్ స్వామి! ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

అభియోగము

73 నానాఁటన్ గసివోవకే మసిని మే
నన్ బూసికొన్నట్లు లా
హీనాత్ముల్ గుదిగొన్న కోపమున వ్యా
జ్యేచ్ఛల్ మదిం బెంచి మీ
పైనన్ దా రభియోగముల్ బరపి దౌ
ర్భాగ్యంబు పాలైరి ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

విశ్వపతిసద్బోధ

74 'ఏనాఁ డేనొసటన్ లిఖింపఁబడెనో
యాబిచ్చపుంగూఁడు మీ
రీ నీచాత్ములయొద్ద విద్దెలను నేఁ
డే మానుచున్ గొంపకున్
బో నెంతో శుభ' మంచు విశ్వపతి సం
బోధించె శిష్యాళి, ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

దుర్యుక్తిఖండనము

75 ఆనిర్భాగ్యకుతర్కవాగ్విలసన
వ్యాపారముల్ జూచుచున్

గానిమ్మం చూక ‘విశ్వపాఽసురజయు’
గ్రంథంబు నిర్మింపరే?
జానాపద్ధతి వర్ణికిన్ “భవతి! భి
క్షాం దేహి” యేకాదె? ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

దీక్షితప్రశస్తి

76 నానాటన్ నిజశ్రౌతమార్గములు వి
న్నాణంబుగా హెచ్చుటన్
జానై “దీక్షితపద్ధతం” చనిరి, భా
స్వత్పారశాలాళి కా
పైనన్ “దీక్షితపారశాల” లను శ
శ్వత్ ఖ్యాతి సేకూరె ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

పద్ధతిరీతి

77 మీ నూత్నంబగు పద్ధతిన్ నడుపఁ గం
పించి రన్నియోగిప్రభుల్
మీ నూత్నంబగు పద్ధతిన్ గెడపఁ గం
పించి రమ్మహావైదికుల్
కానంజాలనివారి కెన్నిదివిటీల్
కాన్పింపఁ గన్పించు? ల

శ్రీమన్నారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

— నియోగిభీతి —

78 పోనీ మూరెఁడుపాటిచుట్టపొగసాం
పుల్ చంపుకో లేమినో
కూనల్ పెంచెడి కోరమీసముల సోఁ
కుల్ మానుకో లేమినో
మీ నూత్నప్రభ మానియోగులకుఁ గుం
భీపాకమై తోఁచె ల
శ్రీమన్నారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

— పురోహితభీతి —

79 స్థానంబందలిగౌరవం బరసి శ్రౌ
తస్మార్తవిధ్యుక్తక
ర్మానుష్ఠానములన్ నియోగి నడిపిం
పన్ గల్గుటన్ గొప్పక
ష్టానన్ బోఁగు పురోహితప్రతతి నో
టన్ గడ్డ వడ్డంతరా
గా నీమార్గము మట్టగింప మది సం
కల్పించినారేమొ ల
శ్రీమన్నారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

— శంకరాగతి —

80 ఆనాఁడట్లు మఠాధినాథులకుఁ గ్రో
ధావిష్టవిశ్వప్ప ప
త్రానన్ వ్రాసిన కొండెముల్ సదివినం
తన్ శంకరాచార్యు లా
గ్లానిన్ బాపఁదలంచి వచ్చి రది సం
ఘక్షేమమేగాదె ల
క్ష్మీనారాయణ ! కీర్తిభాస్వర ! సుర
శ్రీజానియోగీశ్వరా !

— ఆచార్యకోపము —

81 రాణన్ నేను మఠాధిరాజు నని గ
ర్వస్ఫూర్తి దీపింప నెం
తో నిష్ఠన్ * గుసుమాద్రిశంకరగురుం
డూరేగుచున్ వచ్చి మీ
పైనన్ గొండెములన్నియున్ వినుచుఁ గో
పం బాత్మలోఁ బెంచె ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర ! సుర
శ్రీజానియోగీశ్వరా !

— సమావేశము —

82 మీనేర్పుల్ గనలేనిశంకరులు సం
ప్రీతిన్ సభన్ గూర్ప వి

* పుష్పగిరి.

ద్యానిష్ఠఁ బ్రకటించి శాస్త్రమున వా
క్యార్థంబుఁ గావించి వై
రానీకంబుల మాసకాలమునఁ ద
ర్కాంభోధి ముద్గింతె ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

— శంకరపలాయనము —

83 తానేమో మిము శిక్షసేతు నని బ
ద్ధప్రీతి నేతెంచి యెం
దేనిఁ మీయెడఁ దప్పు కన్పడమిచే
నేతీర్పు నీకుండ మా
నానఁ గాలికి బుద్ధిసెప్పె గురుఁడ
న్నా! యాంక్ష లేమయ్యె ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

— భాష్యసమస్కృతి —

84 మీనేర్పుల్ పచరింపఁబోవుతఱి స్వా
మిఁ గూర్చి సాష్టాంగస
న్మానంబుం బొనరింపకుండనె జగ
న్మానార్హకైలాసనా
థానూనోదితసూత్రభాష్యములు జో
హార్లంటిరే స్వామి! ల

శ్రీమన్నారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

సంకరచర్య

85 ఏనాఁడైనను ధర్మరక్షకులు మ
న్నీరీతిఁ గావించిరే
మానం బంది పలాయనక్రమము స
న్మానించిరే యంచు ము
న్నానాఁ డాగురుసంకరోత్పథముఁ దూ
ర్వారంగఁ బట్టింతె! ల
క్ష్మీమన్నారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

విజయము

86 మానం బూడిచిపెట్టి విశ్వపతి ము
మ్మార్లు రోడె, నాబావతోఁ
దా నోడెఁగద మేస్మఱింది, తుది మా
త్సర్యపరిపూర్ణాత్ములై
యానాఁ డచ్చటివారు లోడి, రిఁక సా
హాయ్యంబుగా వచ్చి బ్రి
హ్మానందంబుగ స్వామి లోడిరి, భవ
న్మాహాత్మ్య మే మందు! ల
క్ష్మీమన్నారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

భట్టిప్రోలు నిర్బంధము

87 తానస్లేమియు గెల్వ సెప్పకయ వి
ద్వత్ శంకరుల్ భట్టిప్రోల్
బోనాచోటనె విప్రులందఱును దీ
ర్ఘ్యన్ జెప్పమం చాడరే
పూనంబట్టినకర్మ మెందుఁ బోరుగా
ర్వోఁగాక పోదండ్రిల
శ్రీమన్నారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

పుండ్రవిధి

88 శ్రీనిష్ఠాత్మనియోగివంశజనితుల్
ఛిద్రోర్ధ్వపుండ్రంబులన్
బూనన్ గూడ దటంచుఁ గట్టడిని సం
బోధించి బోధించి నాఁ
డానామాలను మాన్పఁ జెప్పితిరిగా
బా! దీక్షితాధీశ! ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

శాస్త్రచర్చ

89 తానంతన్ "విధవావివాహములు శా
స్త్రప్రోక్తధర్మంబు లా

ద్ధాన్ జెల్లు"నటంచుఁ జాటుతఱి వి
ద్యాసాగరుం డట్టి దెం
తో నిర్మల్ శతఖండజర్జరితము
న్లాఁగించి తూలింతె! ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

ఖండనగ్రంథనిర్మాణము

90 మీ నేర్పుల్ గని డీకొనందలఁచి రం
పిల్లన్ బుధంమన్యలో
కానీకంబులు హింగురామప్రముఖా
హంకారపంకంబు మీ
ధీసిద్ధాంతముగా నొనర్చితిరి కా
దే ఖండనల్ వ్రాసి ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

శ్వశృతిరస్కృతి

91 మీ నేర్పంబడు వేదమంత్రతతిలో
మీమాంస యెద్దేవకున్
బూనన్ దన్మతిఖండఖండముగు జా
ప్పన్ రాయరక్షోజయం
బే నిర్మింపరె! ధర్మరక్షకుల కే
దీ పక్షపాతంబు ల

శ్రీమన్నారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

సువర్ణపుష్పజిగీష

92 ధీనవ్యప్రతిభన్ దెసల్ గెలుచు దీ
ప్తిన్ దక్షిణామూర్తిసం
జ్ఞానిష్ఠం గని దాక్షిణాత్యుఁడు జిగీ
షన్ మిమ్ము రాఁబిల్చుచున్
దా నూర్బంగరుపూలఁ బెట్టి తమితోఁ
దర్శించి మున్నోడి మీ
కానాఁ డాశతహేమపుష్పముల న
ట్లర్పించి పోలేదె? ల
శ్రీమన్నారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

దిగ్విజయము

93 మీనూత్నద్యుతిన్ సునీప్రతిభకు ను
న్మేషంబు సంధిల్ల హా
ర్థానన్ శంకరులట్లు దిగ్విజయమున్
సాఁగింపఁబోరే సశి
ష్యానీకంబుగ; రాణ్మహేంద్రపురిఁ జే
ర్చంబడ్డ విద్వత్సభా
స్థానంబందున నొంటిఁ బోరి జయమున్
సాధింపరే నాఁడు ల

క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

ప్రత్యక్షశంకరులు

94 జ్ఞానానందమయస్వరూపు లగు సా
క్షాచ్ఛంకరుల్ భాతి మీ
రానాఁ డల్ల సభాస్థలిన్ నిలిచి వా
క్యార్థంబుఁ గావించు చం
దానన్ మండనమిశ్రశంకరవివా
దాస్థానమట్లుండె ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

నాయఁడు పోరు

95 ఆనాఁడే మిము గెల్వఁజాలని సద
స్యానీక మెంతెంతో దుః
ఖానన్ నాయఁడు వేంకటాద్రి మన ది
క్కుం చేగినన్ దన్మనో
గ్లానిన్ దీర్పఁగ నాతఁడున్ దోడరి గె
ల్వన్ లేమిఁ జింతిల్లె, నెం
దేనిన్ మిగ్గురు లాసుధాకరుని బం
ధింపన్ దరంబానె? ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

— సద్ధతివర్ణన —

96 మానింపందగు తాపకార్యపథముల్
మ్రందింప నేరెంతగాఁ
బూనన్ లాభముకల్గునో కొ దురితాం
భోరాశి దాఁటించి శ్రు
త్యానందం బిడునట్టిమార్గముల కో
రా! కీడు రాఁబోదు ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

— సిద్ధాంతము —

97 పూనంగావలె వేదకర్మనిచయం
బున్ జిత్తసంశుద్ధికై
మానంగావలె భేదభావము జగ
న్మాన్యత్వ సంప్రాప్తికై
దానంజేసి లభించు ముక్తియని కా
దా మీరు బోధింతురు ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

98 పూనం గావలె నిందు నమ్మకము నై
ష్ఠున్ వేదబోధంబులన్
మానం గావలెఁ బో నధఃపతితసం
బంధాఘబంధంబులన్

దానం బుట్టును ముక్తిమార్గమని కా
దా మీరుబోధింతురి ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

99 పూనం గావలె బంధుయాజనము సం
పూర్ణ ప్రభాస్ఫూర్తితో
మానంగావలె ఛిద్రపుండ్రమును ధ
ర్మప్రీతి చిత్తంబుతో
దానం జేకురు సంపదాళి యనికా
దా మీరు బోధింతురి ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

100 పూనంగావలె సర్వకార్యకరణం
బుల్ పూర్ణనిష్ఠామ్ములై
మానంగావలెఁ గామ్యకర్మచయసం
బంధంబు లార్యాత్ములై
దానం గల్గును మోక్షసిద్ధి యని
కాదా మీరు బోధింతురి ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

శిష్యవ్యాప్తి

101 శ్రీనవ్యప్రతిభామనోహరులు మీ
శిష్యప్రకాండంబు లెం

తేనిఁ గల్పకశాఖిశాఖ లన వ్యా
ప్తింగాంచి మీనూత్నదీ
క్షానందంబును నల్దెసల్ బరపి రా
హా! యేమిభాగ్యంబు ల
క్ష్మీనారాయణ! శ్రీరిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

102 ఓ నిర్ధార్య! మహాత్మ! తావకమత
ప్రోద్ధారకుల్ శిష్యులై
మీనిష్ఠం గని రాత్మశిష్యుఁ డొకఁ, డా
మీ దేవుఁడున్, బిమ్మటన్
గానన్ దొమ్మిదిమందియున్ ధరణిసం
ఖ్యాకుల్ గదా యంత, ల
క్ష్మీనారాయణ! శ్రీరిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

—— ప్రశిష్య ప్రచారము ——

103 ప్రాణాధారులుగారె సూరినుతులై
వాద్వైతసంస్థాపనా
ధీనస్వాంతులు మీప్రశిష్యులు యశో
దేదీప్యమానార్య వి
ద్యానందాత్మజు లిద్వరుం గలిసి మీ
ధర్మంబుఁ బోషింతురు ల
క్ష్మీనారాయణ! శ్రీరిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

సన్న్యాసాశ్రమము

104 ఆనేమంబులతో నియోగిజన సం
ఘాధారమై మీఁప్రభా
భానుం డందఱ నుద్ధరించెఁ బిదపన్
వర్ణాశ్రమాచారస
న్మానం బేర్పడ శ్రీముఖాబ్దమున స
న్న్యాసంబు సిద్ధించె ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

శతకనిర్మాణము

105 శ్రీనూత్నద్యుతి దీక్షితార్యపథ సం
సేవాధురీణుల్ రసా
నూనస్వాంతులు పుణ్యవర్తనులు ముక్
గోటీశ్వర శ్రౌతు లా
ర్యానందైకవిలాసభాసు లగు మా
ర్కండేయశర్మాఖ్యు లి
ద్దానిన్ వ్రాయుమటన్న వ్రాసితిఁ గృతా
ర్థంబయ్యె నాజన్మ ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజానియోగీశ్వరా!

సమర్పణము

106 శ్రీ నారాయణుఁబోలి పావనదయా
సింధుండు వేదార్థవి

ధ్యానిష్ఠాత్ముఁడు బ్రహ్మవర్చసము దే
హంబందివెల్గొందె నా
కోకనా నుజ్జ్వలపుణ్యమూర్తియగు శ్రీ
కోటీశ్వరబ్రహ్మ క
త్యానందంబుగ మ్రొక్కి మీశతక మే
నర్పించితిన్; పాహి! ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

— కథామధురిమ —

107 పోనిండిందులఁ దప్పుబుండ వని నేఁ
బోగాడ నీర్ష్యాత్ముచే
రానైయున్నది రాకమానదని ధై
ర్యంబాత్మలో నింపి నా
చేనౌనంతకు మీకథామధురిమన్
సేవించి తింకేమి? ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

— విప్రార్థన —

108 మీనైష్ఠిక్యపవిత్రమార్గ మవలం
బింపంగ లేకున్న నె
న్నో నే దేశికసత్కథావిరచనా
లోలుండ నో దీక్షితా

ర్యా! నన్నచ్యుత వేంకటాచలపతిన్
రక్షింపవే తండ్రి! ల
క్ష్మీనారాయణ! కీర్తిభాస్వర! సుర
శ్రీజాని యోగీశ్వరా!

కవిమనవి.

శివస్తుతి

109 ఓసాంబ! సదాశివ! నే
మీ సత్కరుణాకటాక్ష మేదురదీప్తిన్
వ్రాసితి నెట్లో చిన్మయ
భాస! నియోగీశ్వరమును బాలింపఁగదే.

చిరస్థాయిత్వము

110 ఇందుల హస్తరామగగ
నేంద్రియమహా(౧౦౩౩)కలిలోఁ బ్రజాపతిన్
జెందిన భాద్రమాసమునఁ
జెప్పి ముగించితి నీకృతిన్ దయా
మందిర! మీకృపారస మ
మందగతిన్ జిలిపించి దీని ని
ల్పం దలపెట్టు మాశశిది
వాకరతారము చంద్రశేఖరా!

క్షమార్పణము

111 భవదచ్ఛస్ఫుటకీర్తిచంద్రికలు ది
గ్భాగంబు లంటంగ నా
కవితాశక్తికి సర్వమున్ బొగడ శ
క్యం బెట్లగున్ వార్ధిలో
న విశిష్టాంబువులందుఁ బొల్లినను మీ
నం బెల్ల నీరంబుఁ గ్రో
ల వశం బౌనొకొ దీక్షితేంద్ర! నను న
ల్పజ్ఞున్ క్షమింపంగదే!

గురుకటాక్షస్తవము

112 నాకున్ జెందిన పూర్వపుణ్యబల స
న్నాహంబుచేఁ బిన్ననాఁ
డా కళ్యాణగుణాస్పదంబులగు బ్ర
హ్మానంద యోగీశ్వరా
స్తోకానందకటాక్షదీధితులలోఁ
దూఁగించి నన్ గొంత సు
శ్రీకున్ జేసిన పూజ్యపాదయుగళిన్
సేవింతు మోక్షార్థినై.

నిష్కలుషశపథము

113 మీవారం చోక భేదబుద్ధి నవలం
బింపంగ లే; దట్టులే

మాహారం చెదఁ బక్షపాతమును స
న్మానింపలే; డిట్టి స
ద్భావం బేర్పడ మానియోగిజనతా
ధారుఁ గుర్వాత్ముని౯
సేవింప౯ దలపెట్టితేని విబుధా
శీస్సుల్ సను౯ జేరుత౯.

— వేదవిద్వనతి —

114 సాదరబుద్ధి వేదసము
పార్జిత ధీపరిభమించి ధర్మశా
స్త్రోదిత కర్మనిష్ఠఁ బరి
శుద్ధమనస్కతఁగాంచి జ్ఞాన సం
పాదిత యోగసిద్ధి భవ
బంధవిముక్తిఁ గడించి నేఁటికి౯
వైదికపుణ్యమార్గముల
వర్తిలు విప్రుల పాదధూళి నే
నాదలఁదాల్చి వేదవిదు
లందఱముందఱఁ జాగిలించెద౯.

— కుజననింద —

115 అజ్ఞానంబున మీరు మే మను మహా
హంకారపంకంబున౯
సుజ్ఞానప్రతిభాకదూరు లగుట౯
దోషజ్ఞు లాత్మీయ దో

ప్రాజ్ఞుల్ గావున పాడుఘోరకలిదూ
ష్యంబైన మార్గంబులన్
బ్రజ్ఞుల్ సూపుచు సూపవేత్త లిటు వి
ప్రద్వేషు లైరేమొ; త
త్వజ్ఞుల్ దుష్టపథానుసారులయి నిం
దన్ దల్లక్రిందౌదురే !

కవినతులు

116 ఓ రసపూర్ణులార ! సుగు
ణోత్తరులార ! మదీయసత్కృతిన్
నీరసభావ మున్నయెడ
నీరసమంబుగఁ ద్రోసి హంస లె
ట్లారసి క్షీరముల్ గొనునొ
యారసికాగ్రతఁ బూని మీర లే
యీరసమున్ ద్యజించి కల
యీరసమున్ గొనుఁడయ్య! మ్రొక్కెదన్.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

ఓం తత్సత్ బ్రహ్మార్పణమస్తు.

శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయము

సుల్తాన్ బజార్, హైదరాబాద్. 1.